VC NEWS

# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ బుధవారం 19 మార్చి 2025

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 236

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## స్టాక్ మార్కెట్‌లో పాజిటివ్ సెంటిమెంట్

### లాభాలతో ముగిసిన మార్కెట్లు

2లో..



2లో..

## తెలంగాణ రైల్వేల అభివృద్ధికి కేంద్రం చేయూత

### రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధికి రూ.5,337 కోట్లు

### బిజెపి ఎంపి లక్ష్మణ్ వెల్లడి



2లో..

## ప్రధాని మోడీతో ఇళయారాజా భేటీ



"ఎన్నో ఏళ్ల ఎస్సీ వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం చరిత్రాత్మకమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు వర్గీకరణ బిల్లుకు సంపూర్ణ మద్దతు తెలియజేయడం హర్షణీయమన్నారు."

# ఎస్సీ వర్గీకరణ చరిత్రాత్మకం

- రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ ప్రక్రియను పూర్తి చేసింది
- బిల్లుకు అన్ని పార్టీలు మద్దతు తెలియజేయడం హర్షణీయం
- వర్గీకరణ ఉద్యమంలో మృతి చెందినవారి కుటుంబాలను ఆదుకుంటాం
- ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం పథకాల్లో ప్రాధాన్యం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్:ఎన్నో ఏళ్ల ఎస్సీ వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం చరిత్రాత్మకమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు వర్గీకరణ బిల్లుకు సంపూర్ణ మద్దతు తెలియజేయడం హర్షణీయమన్నారు. దళితులకు అండగా ఉంటూ వారి అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుపై మంగళవారం శాసనసభలో జరిగిన చర్చలో సీఎం ప్రసంగించారు. "తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ ఎంత సంక్లిష్టంగా ఉన్నా కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీ పరిష్కారం చూపారు. వర్గీకరణ అంశమూ అంతే సంక్లిష్టమైనది. 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం జరిగింది. ఇందులో ఎంతోమంది అసువులు బాశారు. వారందరికీ నివాళులు అర్పిస్తున్నాను. 2007లో అప్పటి ప్రభుత్వం సభలో వర్గీకరణ బిల్లుకు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. అదే ఏడాది ఉషా మెహ్రా కమిషన్ ఏర్పాటు చేసి వర్గీకరణకు ప్రయత్నం చేసింది. మొదటి నుంచి దళితులకు కాంగ్రెస్ ప్రాధాన్యం ఇస్తోంది. అంబేద్కర్‌కు కేంద్ర మొదటి మంత్రివర్గంలో న్యాయశాఖ మంత్రిగా కాంగ్రెస్ అవకాశం కల్పించింది. బాబూ జగ్జీవన్‌రామ్‌ను రక్షణశాఖ మంత్రిని చేసింది. దామోదరం సంజీవయ్యను ముఖ్యమంత్రి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే. ఎన్నో ఒడుదొడుకులు ఎదురైనా లోక్‌సభలో తెలంగాణ బిల్లును ఆమోదించిన సభాపతి మీరా కుమార్ దళిత బిడ్డే. దళితుడైన మల్లికార్జున ఖర్గేను ఏఐసీసీ అధ్యక్షుడిగా పార్టీ నియమించింది.రాష్ట్రంలో అధికారమిస్తే ఎస్సీ వర్గీకరణ చేస్తామని 2018 ఎన్నికల్లోనే రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. గత ఎన్నికల్లోనూ ఖర్గే హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటకు కాంగ్రెస్ కట్టుబడి వర్గీకరణను పూర్తి చేసింది.

సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన గంటలోపే నూటిని నూరుపాళ్లు అమలు చేస్తామని నాడు సభలో ప్రభుత్వం ప్రకటించింది. జనాభా, అక్షరాస్యత శాతం, వృత్తులు, ఉద్యోగాలను పరిగణనలోకి తీసుకుని వర్గీకరణ చేయాలని సుప్రీంకోర్టు సూచించింది. కోర్టు తీర్పు నేపథ్యంలో ప్రభుత్వం ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. సభ్యులుగా దామోదర్ రాజనర్సింహ, మల్లు రవి, సీతక్క, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌లను నియమించాం. ఈ కమిటీ ఇచ్చిన సూచనలతో జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో ఏకసభ్య కమిషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 2025 ఫిబ్రవరి 3న మంత్రివర్గ ఉప సంఘానికి షమీమ్ అక్తర్ నివేదిక ఇచ్చారు. ఆ మరుసటి రోజే కమిషన్ సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించింది. ఎస్సీలకు ఉన్న 15 శాతం రిజర్వేషన్లను కమిషన్..

59 ఉప కులాలను మూడు గ్రూపులుగా విభజించి కేటాయింపులు చేసింది. సామాజికంగా, విద్యపరంగా, ఆర్థికంగా పూర్తిగా వెనుకబడిన వారిలో 15 ఉప కులాలు ఉన్నాయని గుర్తించి గ్రూప్‌–1 కింద ఒక శాతం, మధ్యస్థంగా లబ్ధి పొందిన 18 ఉప కులాలకు గ్రూప్‌–2 కింద 9 శాతం, గణనీయంగా లబ్ధిపొందిన 26 ఉపకులాలను గ్రూప్‌–3 కింద 5 శాతం రిజర్వేషన్లను కమిషన్ కేటాయిచింది. ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో

మంద కృష్ణ మాదిగతోపాటు ఎంతోమంది పాల్గొన్నారు. కొందరు మరణించారు. తెలంగాణ ఉద్యమంలో, మాదిగ ఉప కులాల ఉద్యమంలో ప్రమాదవశాత్తు చనిపోయినవారి కుటుంబాలను ఆదుకునే బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో, రాజీవ్ యువ వికాసం కింద ఆయా కుటుంబాలకు ప్రాధాన్యం ఇస్తాం.

## ఓటరు కార్డుతో ఆధార్ అనుసంధానం

### అధికారులతో కేంద్ర ఎన్నికల సంఘం కీలక భేటీ




**న్యూఢిల్లీ:** ఓటరు జాబితాల తయారీలో అక్రమాలు జరిగా యంటూ విపక్షాలు తీవ్రస్థాయితో విమర్శిస్తున్న వేళ కేంద్ర ఎన్నికల సంఘం కీలక సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా ఆధార్‌తో ఓటరు కార్డు అనుసంధానంపై కీలక ప్రకటన చేసింది. ఆర్టికల్ 326, ప్రజాప్రాతినిధ్య చట్టం–1950, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకే ఈ అనుసంధాన పక్రియ చేపట్టనున్నట్లు– తెలిపింది. ఇందుకోసం యూనిక్ ఐడెంటిఫి కేషన్ అథారిటీ– ఆఫ్ ఇండియా, ఈసీ సాంకేతిక నిపుణుల మధ్య త్వరలోనే చర్చలు ప్రారంభం అవుతాయని ఓ ప్రకటనలో పేర్కొంది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, కమిషనర్లు సుఖ్‌బిర్ సింగ్ సందు, వివేక్ జోషీలు మంగళవారం కేంద్ర హోంశాఖ కార్యదర్శి, లెజిస్లేచర్ కార్యదర్శి, ఎలక్ట్రానిక్స్, ఐటీ– శాఖ కార్యదర్శి, యూఐడీఏఐ సీఈవోతో పాటు– ఈసీ సాంకేతిక నిపుణులతో సమావేశమై చర్చించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 326 ప్రకారం.. భారతీయ పౌరులకు మాత్రమే ఓటు– హక్కు ఉంటు–ంది. అయితే, ఆధార్ కేవలం వ్యక్తి గుర్తింపును మాత్రమే నిర్ధారించగలిగే పత్రం. అందువల్ల ఓటర్ల గుర్తింపు కార్డు (ఊఒఈ)ని

ఆధార్‌తో అనుసంధానించడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 326, ప్రజాప్రాతినిధ్య చట్టం–1950లోని సెక్షన్లు 23(4), 23(5), 23(6) నిబంధనలు, 2023లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు అనుగుణంగా చేయాలని ఈ భేటీ–లో నిర్ణయించారు. ఇందులో భాగంగా యూఐడీఏ, ఈసీ –టె–క్నికల్ నిపుణుల మధ్య చర్చలు త్వరలోనే ప్రారంభం కానున్నాయని కేంద్ర ఎన్నికల సంఘం పేర్కొంది.

## సునీత వచ్చేసింది



కేప్ కెనావెరాల్: మహా ఉత్కంఠకు తెరపడింది. సుదీర్ఘ నిరీక్షణ ఫలించింది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో 9 నెలలుగా చిక్కుకుపోయిన భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ ప్రపంచమంతా ఊపిరి బిగబట్టి చూస్తున్నవేళ.. భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుజామున 3:27 గంటలకు అమెరికాలోని ఫ్లోరిడా తీరంలో సాగర జలాల్లో దిగారు. స్పేస్‌ఎక్స్‌కు చెందిన క్రూ డ్రాగన్ 'ఫ్రీడమ్'.. వారిని సురక్షితంగా పుడమికి తీసుకొచ్చింది. సునీత, విల్మోర్‌లతోపాటు నాసాకు చెందిన కమాండర్ నిక్ హేగ్, రష్యా వ్యోమగామి అలెగ్జాండర్ గోర్బునోవ్ కూడా ఐఎస్ఎస్ నుంచి ఇదే వ్యోమనౌకలో పుడమికి చేరుకున్నారు. అంతకుముందు– ఐఎస్ఎస్ నుంచి భూమికి వీరి ప్రయాణం నిర్దేశిత పరామితులకు అనుగుణంగా సాఫీగా సాగింది. కేవలం 8 రోజుల యాత్ర కోసం నిరుడు జూన్ 5న ఐఎస్ఎస్‌కు వెళ్లిన సునీత, విల్మోర్.. చివరకు ఏకంగా 286 రోజులు అక్కడే గడపాల్సి వచ్చిన సంగతి గమనార్హం.



## మేడిగడ్డపై డ్రోన్ ఎగరవేత కేసు

### కెటిఆర్ పిటిషన్‌పై విచారణ..తీర్పు రిజర్వ్

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తెలంగాణ హైకోర్టులో దాఖలు చేసిన పిటీషన్‌పై మంగళవారం విచారణ జరిగింది. మేడిగడ్డ బ్యారేజీపై అనుమతి లేకుండా డ్రోన్ ఎగురవేశారంటూ కేటీఆర్‌పై మహాదేవ్‌పూర్ పీఎస్‌లో కేసు నమోదైంది. తనపై నమోదైన ఈ కేసును కొట్టివేయాలంటూ హైకోర్టులో ఆయన పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. మేడిగడ్డ బ్యారేజీ నిషిద్ధ ప్రాంతమని పబ్లిక్ ప్రాసిక్యూటర్ తెలిపారు. బ్యారేజీపై డ్రోన్ ఎగురవేయడం వల్ల మేడిగడ్డ బ్యారేజీ భద్రతకే ప్రమాదం ఏర్పడుతుందని పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెప్పారు.మేడిగడ్డ బ్యారేజీని నిషిద్ధ ప్రాంతంగా రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే నోటిపై చేసిందని కేటీఆర్ తరపు న్యాయవాది అన్నారు. నిషిద్ధ ప్రాంతంగా గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి నోటిఫికేషన్ వెలువడలేదని న్యాయవాది తెలిపారు. ఫిర్యాదులో పేర్కొన్న అంశాల ప్రకారం కేవలం జరిమానాతో సరిపెట్టవచ్చని కేటీఆర్ న్యాయవాది చెప్పారు. రాజకీయ కక్ష్యల కారణంగానే పోలీసులు మరోసారి సెక్షన్లను మార్చారని కేటీఆర్ న్యాయవాది వివరించారు. పోలీసులు మార్చిన సెక్షన్లు ఈ కేసుకు సరిపోవని కేటీ–ఆర్ న్యాయవాది చెప్పారు. సాక్ష్యులు ఇచ్చిన వాంగ్మూలాలన్నీ ఒకే విధంగా ఉన్నాయని కేటీఆర్ న్యాయవాది తెలిపారు. అయితే హైకోర్టు ఈ తీర్పును రిజర్వు చేసింది.

## ఛావా సినిమాతో ప్రజల్లో ఆగ్రహావేశాలు



చరిత్ర తెలుసుకోవడంతో ఔరంగజేబుపై ఆక్రోశం

మహారాష్ట్ర అల్లర్లపై సిఎం దేవేంద్ర ఫడ్నవీస్

2లో..

## పోలింగ్ స్టేషన్ల వారీగా ఓటింగ్ శాతం నమోదు



- వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచాలని కేసు
- సుప్రీం ధర్మాసనం ముందుకు విచారణ
- సంసిద్ధత వ్యక్తం చేసిన కేంద్ర ఎన్నికల సంఘం
- తదుపరి విచారణ జూలై 28కి వాయిదా


2లో..

## కేఆర్ఎంబీకి కృష్ణానది ప్రాజెక్టుల అప్పగింత

### ఎపి, తెలంగాణ పిటిషన్లపై సుప్రీం విచారణ

### రెండు వారాల్లో కౌంటర్ వేయాలని నోటీసులు

న్యూఢిల్లీ: కృష్ణానది ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. 2021లో కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్‌ను తెలంగాణ ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానంలో సవాల్ చేసింది. మరోవైపు అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తూ తెలంగాణ నీటిని వాడుకుంటోందని ఏపీ ప్రభుత్వం సైతం సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసింది. తెలంగాణ జారీ చేసిన జీవోను రద్దు చేయాలని పిటిషన్‌లో ఏపీ కోరింది. ఈ మేరకు ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. కేంద్రం ఇచ్చిన పిటిషన్‌పై స్టే ఇవ్వాలని తెలంగాణ మరో పిటిషన్ వేసింది. స్టే ఇవ్వాలని తెలంగాణ వేసిన రిట్ పిటిషన్లపై 2 వారాల్లో కౌంటర్ వేయాలని కేంద్రం, ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఇరు ప్రభుత్వాలు కౌంటర్ దాఖలు చేసిన వారం రోజుల్లో రిజాయిండర్ ఫైల్ చేయాలని జస్టిస్ అభయ్ ఒకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌ల ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. కృష్ణానది




ప్రాజెక్టులపై కేంద్రం ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. కృష్ణా పరీవాహకంలోని ప్రాజెక్టుల నిర్వహణను కృష్ణానదీ యాజమాన్య బోర్డుకి అప్పగించాలని కేంద్రం జారీ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. కేంద్రం ఇచ్చిన నోటిఫికేషన్‌పై స్టే ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం మరో పిటిషన్ వేసింది. స్టే ఇవ్వాలంటూ తెలంగాణ వేసిన రిట్ పిటిషన్లపై రెండువారాల్లోగా కౌంటర్ దాఖలు చేయాలని కేంద్రం, ఏపీ ప్రభుత్వాలకు సర్వోన్నత న్యాయస్థానం నోటీ–సులు జారీ చేసింది.

వేగుచుక్క

# ఛావా సినిమాతో ప్రజల్లో ఆగ్రహావేశాలు

**ముంబై:** నాగ్‌పూర్ అల్లర్ల, హింస నేపథ్యంలో మహారాష్ట్ర అసెంబ్లీలో 'ఛావా' సినిమాపై సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ కీలక వ్యాఖ్యలు చేశారు. మరాఠా ఛత్రపతి శంభాజీ మహారాజ్ చరిత్ర తెరపైకి వచ్చిందని, ఇది మొఘల్ పాలకుడు ఔరంగజేబుపై ఆగ్రహాన్ని రేకెత్తించిందని ఆయన అన్నారు. సోమవారం రాత్రి నాగ్‌పూర్‌లో జరిగిన అల్లర్ల నేపథ్యంలో అసెంబ్లీలో మాట్లాడుతూ, ఫడ్నవీస్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఛావా సినిమాను తాను నిందించాలని అనుకోవడం లేదని, ఛావా ఛత్రపతి శంభాజీ మహారాజ్ చరిత్రను ప్రజల ముందుకు తీసుకువచ్చిందని, దీంతో ప్రజల మనోభావాలు రగిలిపోయాయని చెప్పారు. ఈ నేపథ్యంలోనే ఔరంగజేబుపై ప్రజల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయని చెప్పారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని, శాంతిభద్రతలను కాపాడుకోవాలని, ప్రతీ ఒక్కరూ ఓపికతో ఉండాలని, ఎవరైనా అల్లర్లు చేస్తే కులం, మతం అనే తేడా లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. విక్కీ కౌశల్ లీడ్‌రోల్‌లో లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో వచ్చిన బాలీవుడ్ సినిమా 'ఛావా' సంచలనం క్రియేట్ చేసింది. ఛత్రపతి శంభాజీ మహారాజ్ జీవితం ఆధారంగా తెరకెక్కిన చిత్రం రికార్డ్ కలెక్షన్లను రాబట్టింది. మొఘల్ పాలకుడు ఔరంగజేబుకి, మరాఠా రాజ్యానికీ జరిగిన యుద్ధాలు, వెన్నుపోటును ఈ సినిమాలో చూపించారు. 40 రోజులకు పైగా శంభాజీని హింసించిన సన్నివేశాలు ప్రేక్షకుల చేత కంటతడి పెట్టించాయి. ఈ సినిమా తర్వాత నుంచి మహారాష్ట్రలోని ప్రస్తుత ఛత్రపతి శంభాజీనగర్‌లో ఉన్న ఔరంగజేబు సమాధిని తొలగించాలని డిమాండ్లు వస్తున్నాయి. మహారాష్ట్ర నుండి ఔరంగజేబు సమాధిని తొలగించాలని డిమాండ్ చేస్తూ వీహెచ్‌పీ, బజరంగ్ దళ్ నిరసన నిర్వహించిన కొన్ని గంటల తర్వాత హింస చెలరేగింది. మతపరమైన పవిత్ర వ్యాఖ్యలు ఉన్న వస్త్రాన్ని తగులబెట్టారనే పుకార్లు రావడంతో, ముస్లింమూక దాడులకు పాల్పడింది. నిర్దిష్ట వర్గానికి చెందిన ఇళ్లను, వారి వాహనాలను లక్ష్యంగా చేసుకుంటూ దాడులు నిర్వహించారు. ఈ దాడుల్ని సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌తో పాటు- డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ షిండే ముందస్తు కుట్రతో చేసిన దాడులుగా అభివర్ణించారు.

# పోలింగ్ స్టేషన్ల వారీగా ఓటింగ్ శాతం నమోదు

**న్యూఢిల్లీ:** భారత ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. పోలింగ్ బూత్‌ల వారీగా ఓటర్ల ఓటింగ్ శాతాన్ని తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలనే డిమాండ్‌పై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుకు తెలిపింది. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో పోలింగ్ ముగిసిన 48 గంటల్లోపు పోలింగ్ స్టేషన్ల వారీగా ఓటర్ల ఓటింగ్ శాతం డేటాను తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసేలా ఈసీని ఆదేశించాలని 2019లో టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా, ఎన్జీఓ అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ పిటిషన్లు దాఖలు చేశాయి. ఈ రెండు పిటిషన్లపై మంగళవారం చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, న్యాయమూర్తులు సంజయ్ కుమార్, కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. పోల్ ప్యానెల్ తరఫున సీనియర్ న్యాయవాది మణీందర్ సింగ్ వాదనలు వినిపించారు. ఈ ఫిర్యాదును చర్చించడానికి ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ సమావేశమయ్యారని.. పిటిషనర్లు ఆయనను కలిసి వారి సమస్యలను పరిష్కరించుకోవచ్చని ధర్మాసనానికి తెలిపారు. పోలింగ్ బూత్‌ల వారీగా ఓటర్ల ఓటింగ్ శాతాన్ని తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలనే డిమాండ్‌పై చర్చించడానికి సిద్ధంగా ఉందన్నారు.


పోలింగ్ బూత్ వారీగా ఓటర్ల ఓటింగ్ శాతాన్ని తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలనే డిమాండ్‌పై చర్చించడానికి సిద్ధంగా ఉందన్న ఈసీ వాదనను పరిగణలోకి తీసుకున్న ధర్మాసనం.. 10 రోజుల్లోగా పోల్ ప్యానెల్ ముందు తమ అభిప్రాయాలను తెలియజేయాలని పిటిషనర్లకు సూచించింది. అనంతరం ఈ పిటిషన్ల తదుపరి విచారణను జూలై 28కి వాయిదా వేసింది.

# ప్రజలకు చేరువగా ప్రభుత్వ సేవలు

చేసుకున్నామన్నారు. ప్రభుత్వం నుంచి సేవలు అందుకోవాలంటే చేతులు కట్టుకుని నిల్చున్న పరిస్థితి ప్రజలదన్నారు. అందుకే సులభతరంగా పౌరసేవలు అందాలని సంకల్పించు కున్నామని చెప్పారు. మంగళగిరిలో ఓ ఎంపీపీ కుల ధృవీకరణ పత్రం అడిగితే గత ప్రభుత్వ హయాంలో వేధించారని.. అప్పుడే ప్రజలకు అత్యంత సులువుగా సర్టిఫికెట్లు జారీ చేసేలా వాట్సప్ గవర్నెనెన్సు తెచ్చామన్నారు. విజిబుల్ గవర్నెన్సు ఇన్విజిబుల్ గవర్నమెంట్ అనే అంశాన్ని బలంగా నమ్ముతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నుంచి పౌరులకు అందించిన లావాదేవీలు కోటీ యాభై లక్షల మేర జరిగితే అందులో వాట్సప్ గవర్నెన్సు సేవలే 51 లక్షల వరకూ ఉన్నాయన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన సమాచారం అంతా డేటా లేక్ ద్వారా సమన్వయపరిచి సేవలు అందిస్తున్నామని తెలిపారు.కేవలం పది సెకన్లలోనే పౌరులకు సేవలు అందించాలన్నది తమ లక్ష్యమని చెప్పుకొచ్చారు. అలాగే పౌరులకు సంబంధించిన సమాచారం కూడా పూర్తి భద్రంగా ఉంటుందన్నారు. సైబర్ సెక్యూరిటీ విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడేది లేదని తేల్చిచెప్పారు. వ్యక్తిగత డేటాను ఎక్కడా ఎవరితోనూ పంచుకోవటం లేదన్నారు. పూర్తిగా ఎన్‌క్రిప్టెడ్ డేటా మాత్రమే నేరుగా వినియోగదారుకు వెళ్తుందన్నారు.ఈ పౌరసేవల కోసం మళ్లీ ప్రత్యేకంగా మరో యాప్ కాకుండా అందరూ వినియోగించే వాట్సప్‌నే దీని కోసం వాడుకోవాలని భావించామన్నారు. బటన్ నొక్కితే అన్ని సేవలు అందుబాటులో వచ్చిన ప్రస్తుత తరుణంలో ప్రభుత్వ సేవలు కూడా అందదుబాటులోకి రావాలని సంకల్పించామని అన్నారు. ప్రస్తుతం 200 పౌర సేవలు వాట్సప్ ద్వారా అందించగలుగుతున్నామని అన్నారు. మన మిత్ర పేరిట ఈ వాట్సప్ గవర్నెన్సు సేవలు అందిస్తున్నామన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో వాయిస్ ద్వారా కూడా సేవలు అందించాలని భావిస్తున్నామని చెప్పారు. రెవెన్యూ సర్టిఫికెట్లు, ఆస్తి పన్నులను చెల్లించేలా వాట్సప్ గవర్నెన్సు సేవలు ఉంటాయన్నారు. ఈ నెలాఖరుకు 300 పౌరసేవలను అందించేలా లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ప్రతీ ఆరు నెలలకు ప్రజలు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ఎందుకు తిరగాలనే ఈ వాట్సప్ గవర్నెన్సు సేవలు అని స్పష్టం చేశారు. దీనికోసం కొన్ని చట్టాలను కూడా సవరించాలని భావిస్తున్నామన్నారు. క్యూఆర్ కోడ్ సాయంతో ఈ ధృవీకరణ పత్రాలను జారీ చేయబోతున్నామని వెల్లడించారు. ఏఐ ఛాట్ బోట్ ద్వారానూ వాట్సప్ గవర్నెన్సు సేవలు అందేలా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా భాషపై చర్చ జరుగుతోందని.. ఏపీలో చాలా భాషలు మాట్లాడే వ్యక్తులు ఉన్నారన్నారు. వారందరికీ వాట్సప్ గవర్నెన్సు సేవలు ఆయా భాషల్లోనే అందుతాయని తెలిపారు. ప్రస్తుతం 73 దేవాదాయశాఖకు చెందిన సేవలు వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందుతున్నాయన్నారు. త్వరలోనే టీటీడీ సేవలు కూడా వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కొత్త కరెంటు కనెక్షన్ కావాలన్నా ఇప్పుడు వాట్సప్ ద్వారా అందుకోవచ్చన్నారు. 19 రెవెన్యూ సేవలు కూడా వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందుతున్నాయన్నారు. ప్రజలు తమ ఇబ్బందులకు సంబంధించిన ఫిర్యాదులు కూడా దీని ద్వారా నమోదు చేయొచ్చన్నారు. 51 లక్షల లావాదేవీలు వాట్సప్ గవర్నెన్సు ద్వారా ఇప్పటి వరకూ జరిగాయని.. విద్యాశాఖ నుంచి హాల్ టికెట్ల జారీ కూడా వాట్సప్ గవర్నెన్సు ద్వారా అందుతున్నాయన్నారు. పరీక్ష రాసే విద్యార్థుల హాల్ టికెట్లు నేరుగా వాళ్ల ఫోన్‌కే వచ్చేస్తున్నాయని.. ఇదో సక్సెస్ స్టోరీ అని చెప్పుకొచ్చారు. విద్యార్థుల పరీక్షా ఫలితాలు కూడా వాట్సప్ ద్వారా ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. ఆధార్ ఎనేబుల్డ్ ఓటీపీ మాత్రమే జారీ అవుతుందన్నారు. ఐటీ చట్టం ప్రకారం వాట్సప్ గవర్నెన్సు ద్వారా జారీ అయ్యే పత్రాలకు పూర్తి చట్టబద్ధత ఉందన్నారు. సాంకేతికత విషయంలో పొరుగు రాష్ట్రాలు కూడా పోటీ- పడుతున్నాయని తెలిపారు. వాట్సప్ గవర్నెన్సు సేవలను ఏపీ ప్రారంభించగానే అటు- మహారాష్ట్ర కూడా నెల తర్వాత దీన్ని మొదలు పెట్టిందన్నారు. గ్రామవార్డు సచివాలయాలు తీసుకువచ్చాక గత ప్రభుత్వం మీసేవా కేంద్రాల నుంచి కొన్ని సేవలను తొలగించిందన్నారు. ఇప్పుడు వాట్సప్ గవర్నెన్సు వచ్చినంత మాత్రాన మీసేవా కేంద్రాల నుంచి సేవలను తొలగించబోమని స్పష్టం చేశారు. ప్రజలు కావాలనుకుంటే వాట్సప్ గవర్నెన్సు ద్వారా లేదంటే మీసేవా ద్వారా ప్రభుత్వ సేవలు పొందొచ్చన్నారు. క్యూఆర్ కోడ్ ద్వారా ఒక్కసారి ధృవీకరణ పత్రం జారీ అయితే అది శాశ్వతంగా ఇచ్చినట్టే అని వెల్లడించారు. ప్రతీ ఆరు నెలలకూ ఓ సారి ధృవీకరణ పత్రం పొందాలంటే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటు-న్నారన్నారు. ధాన్యం సేకరణను కూడా దీంతో అనుసంధానం చేయాలని నిర్ణయించామని చెప్పారు. ప్రభుత్వం అంటే కార్యాలయం కాదని.. అందించే సేవలు గుర్తుకు రావాలన్నారు. ఏది అమలు చేసినా ఏపీ దేశంలోనే అగ్రస్థానంలో ఉండాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమని తెలిపారు. ఆయన లక్ష్యానికి అనుగుణంగా పనిచేసి వాట్సప్ గవర్నెన్సు మనమిత్ర సేవలను ప్రజలకు చేరువ చేస్తామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# స్టాక్ మార్కెట్‌లో పాజిటివ్ సెంటిమెంట్

**లాభాలతో ముగిసిన మార్కెట్లు**



న్యూఢిల్లీ,:భారత వాణిజ్య లోటు మూడేళ్ల కనిష్టానికి చేరడం, వరుస నష్టాల నేపథ్యంలో చాలా స్టాక్స్ ఆకర్షణీయంగా మారడంతో మదుపర్లు మళ్లీ కొనుగోళ్లకు మొగ్గు చూపుతున్నారు. సోమవారం లాభాలు అందుకున్న దేశీయ సూచీలు మంగళవారం కూడా అదే జోరును చూపించాయి. చైనా తీసుకుంటున్న ఉద్దీపన చర్యలు కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను బలపరచడంతో ఆసియా మార్కెట్లు భారీ లాభాలను ఆర్జించాయి. అదే బాటలో సెన్సెక్స్, నిఫ్టీ కూడా కదలాడాయి.సోమవారం ముగింపుతో పోల్చుకుంటే మంగళవారం ఉదయం దాదాపు 500 పాయింట్ల లాభంతో ప్రారంభమైన సెన్సెక్స్ రోజంతా లాభాల్లోనే కదలాడింది. మధ్యాహ్నం తర్వాత ఆ లాభాలు మరింత పెరిగాయి. ముఖ్యంగా మెటల్, ఐటీ-, ఫైనాన్స్ స్టాక్స్ భారీ లాభాలను ఆర్జించాయి. దీంతో సెన్సెక్స్ చాలా రోజుల తర్వాత 75 వేలను దాటింది. చివరకు సెన్సెక్స్ 1,131 పాయింట్ల లాభంతో 75, 301 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 3251 పాయింట్ల లాభంతో 22, 834 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో పేటీ-ఎమ్, పీబీ ఫిన్-టె-క్, జొమాటో, ఐఐఎఫ్ఎల్ షేర్లు లాభాలను ఆర్జించాయి. ఛంబల్ ఫెర్టిలైజర్స్, బజాజ్ ఫిన్‌సెర్వ్, భారతీ ఎయిర్-టె-ల్, పిడిలైట్ ఇండస్ట్రీస్ షేర్లు నష్టాలను చవిచూశాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 1055 పాయింట్లు- ఎగబాకింది. బ్యాంక్ నిఫ్టీ 960 పాయింట్ల లాభంతో రోజును ముగించింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 86.57 గా ఉంది.

# కాంగ్రెస్ పార్టీతోనే బీసీలకు అన్యాయం

**నాటి నుంచి నేటి వరకు మారని కాంగ్రెస్ తీరు**

**బీసీ బిల్లుపై కాంగ్రెస్ పార్టీని ఎండగంటిన ఎమ్మెల్సీ కవిత**



**హైదరాబాద్:** బీసీ రిజర్వేషన్ల బిల్లుపై కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరిని ఎమ్మెల్సీ కవిత ఎండగట్టారు. కాంగ్రెస్ పార్టీ వల్లనే బీసీలకు ఈ దేశంలో అన్యాయం జరిగిందని ఆమె మండిపడ్డారు. కాలేల్కర్ కమిటీ నివేదికను పక్కన పడేసింది కాంగ్రెస్ పార్టీ, మొదటి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ అని కవిత గుర్తు చేశారు. బీపీ మండల్ కమిషన్ నివేదికను ఇందిరాగాంధీ 10 ఏళ్ల పాటు అమలు చేయలేదన్నారు.. వి.పి సింగ్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 1990లో అమలు చేశారని తెలిపారు. అప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎప్పుడు బీసీల గురించి ఆలోచన చేయలేదని పేర్కొన్నారు. పార్లమెంటులో రాజీవ్ గాంధీ బీసీలకు వ్యతిరేకంగా ప్రసంగం చేశారని గుర్తుచేశారు. బీసీలకు రిజర్వేషన్లు ఇస్తే దేశం విచ్చిన్నం అవుతుందని రాజీవ్ గాంధీ వాదించారని తెలిపారు. రూ. 4300 కోట్లతో 2011లో అప్పటి యూపీఏ ప్రభుత్వం చేయించింది కానీ ఆ నివేదికను ఇప్పటివరకు బయట పెట్టలేదని ప్రశ్నించారు ఆ నివేదిక గురించి రాహుల్ గాంధీ, సోనియాగాంధీ ఎందుకు మాట్లాడలేదు? అని ఎమ్మెల్సీ కవిత నిలదీశారు. బీసీ వర్గీకరణ కోసం మోదీ ప్రభుత్వం వేసిన జస్టిస్ రోహిణి కమిషన్ నివేదికను కేంద్ర ప్రభుత్వం ఎందుకు బయట పెట్టడం లేదు..? బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. అసలు ఈ 42 శాతం అన్న లెక్కకు కాంగ్రెస్ పార్టీ ఏ ప్రాతిపదికన వచ్చిందో సమాధానం చెప్పాలి. ఏ కారణం చేత 42 శాతమని నిర్ణయానికి వచ్చారు ఎందుకు చెప్పడం లేదు..? అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల పాటు కాలయాపన చేసి తమ పోరాటాలతో ప్రభుత్వం డెడికేటెడ్ కమిషనన్ను నియమించింది. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ప్రభుత్వం ఎందుకు బహిర్గతం చేయడం లేదు..? నివేదికను తక్షణమే బహిర్గతం చేయాలి అని కవిత డిమాండ్ చేశారు. కులాల వారీగా, గ్రామాల వారిగా బీసీ జనాభాను ప్రభుత్వం ఎందుకు ప్రకటించడం లేదు..? బీసీ లెక్కలు తప్పు చెప్పడం వల్ల భవిష్యత్తు తరాలకు ఇబ్బంది అవుతుంది. బిల్లులో కేటగిరీ వారీగా రిజర్వేషన్లను ప్రభుత్వం ఎందుకు పెట్టలేదు..? ఏ గ్రూపుకు ఎంత రిజర్వేషన్లు కేటాయిస్తారన్న వివరాలు లేవు. న్యాయపరమైన చిక్కుల్లో ఈ చట్టాలు ఇరుక్కోవద్దన్నది తమ అభిప్రాయం. చిన్న చిన్న విషయాల మీద ఎవరైనా కోర్టుకు వెళ్తే చట్టాలను కొట్టివేసే ప్రమాదం ఉంది. బీసీ సబ్ ప్లాన్ ను ప్రభుత్వ రూపొందించాలి. బీసీలకు ఏటా రూ 20 వేల కోట్ల మేర బడ్జెట్ కేటాయిస్తామని హామీ ఇచ్చి గత ఏడాది కేవలం 9200 కోట్లను మాత్రమే ప్రభుత్వం కేటాయించిందని గుర్తు చేశారు. ఎస్సీ ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించినప్పుడే బీసీలకు కూడా రిజర్వేషన్లు కల్పిస్తే అభివృద్ధిలో దేశం అమెరికాను దాటిపోయేది.

మనంతల మనమే 50 శాతం జనాభాను అవకాశాలకు ఇన్ని సంవత్సరాల పాటు దూరం పెట్టడం బాధాకరం. బిసి, ఎస్సీ, ఎస్టి, మహిళలకు అవకాశాలు దక్కితేనే సంపూర్ణ స్వరాజ్యం సాధ్యమవుతుంది. ఎంతోమంది పోరాట వీరులు, త్యాగధనులు ఉన్నటువంటి బీసీ వర్గాలకు అందాల్సిన అవకాశాలు ఇంకా అందలేదు. ఉద్యోగ అవకాశాల్లో జాతీయస్థాయిలో 27 శాతం రిజర్వేషన్లు ఉన్నప్పటికీ ఇప్పటికీ కూడా 23 శాతం ఎప్పుడు భర్తీ కాలేదు. యూపీఎస్సీలో 27 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఉన్నా కూడా ఎప్పుడూ 8 శాతం అవకాశాలు కూడా దక్కలేదు. బీసీ వర్గాలు ఆర్థిక అసమానతలు కూడా ఎదుర్కొంటున్నారు. దేశంలో 50 శాతం జనాభా ఉన్న బీసీల వద్ద కేవలం 15 శాతం మాత్రమే సంపద ఉంది ఈ అసమానతలను సరి చేయాల్సిన అవసరం ఉంది అని కవిత అన్నారు. భిన్న వృత్తుల సమూహారమైన బీసీ వర్గాలకు ప్రభుత్వాలు అండగా నిలవాలి. కుల వృత్తుల వారు సంప్రదాయ ఆదాయ వనరులను కోల్పోయారన్నారు. అయినప్పటికీ కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు ఆర్థిక సాధికారత కల్పించడానికి కృషి చేయకపోవడం బాధాకరమని తెలిపారు. బీసీలకు, మహిళలకు రాజ్యాంగ రక్షణ లేకపోవడం వల్ల విస్మరణకు గురవుతున్నారు. ఆర్థిక స్వతంత్రం, అధికారం, ఆత్మగౌరవం కోసం బీసీలంతా పోరాటం చేస్తున్నారన్నారు. అనేక బీసీ కులాలు దుర్భరమైన పరిస్థితులు అనుభవిస్తుండడం ఆందోళనకరమని అన్నారు. సంచార జాతుల వారి పిల్లలకు విద్య విషయంలో ఎంతో ఆవేదన కలుగుతుందని కవిత అన్నారు.

# ప్రశ్నోత్తరాలపై సమాధానం చెప్పలేక పారిపోతున్న కాంగ్రెస్

**భూములు తాకట్టుపెట్టి వేలకోట్లు అప్పు**

**సభా హక్కులను కాపాడే బాధ్యత స్పీకర్‌దే**

**ఆంధ్రా జలదోపిడీతో నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు నీటి సమస్య**

**చిట్‌చాట్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావు**



**హైదరాబాద్:** శాసనసభలో ప్రశ్నోత్తరాలపై సమాధానం చెప్పలేక కాంగ్రెస్ ప్రభుత్వం పారిపోతుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. అందుకే ఈరోజు కీలకమైన ప్రశ్నోత్తరాలు ఉన్నాయని సమాధానం చెప్పలేక రద్దు చేసుకుందని విమర్శించారు. దీనిపైన స్పీకర్‌కు, కార్యదర్శికి అభ్యంతరం చెప్పామని హరీశ్‌రావు తెలిపారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో హరీశ్‌రావు చిట్‌చాట్ చేశారు. ఈ ప్రభుత్వం హెచ్ఎండీఏ భూములు తాకట్టు పెట్టి 20 వేల కోట్లు అప్పు తెస్తున్నారు. టీజీఐఐసీ 10 వేల కోట్లు, హెచ్ఎండీఏ ఆస్తులు కుదబెట్టి 20 వేల కోట్లు, హెచ్ఎండబ్ల్యూఎస్ 10 వేల కోట్లు, జీహెచ్ఎంసీ ఆస్తులను తాకట్టు పెట్టి 10 వేల కోట్లు అప్పులు తెచ్చేందుకు సిద్ధమైంది. మొత్తం 50 వేల కోట్లను అప్పు చేస్తుంది. మా ప్రశ్నలపై సమాధానం చెప్పలేక మా గొంతు నొక్కే ప్రయత్నం చేస్తుంది. సభ్యుల హక్కులను స్పీకర్ కాపాడాలి. జీవోలను వెబ్‌సైట్‌లో పెట్టడం లేదు అని హరీశ్‌రావు తెలిపారు. ఆంధ్ర జలదోపిడీ కారణంగా మహబూబ్ నగర్, నల్లగొండలో పంటలు ఎండిపోతున్నాయి. రైతు భరోసా వానకాలం వేశారా లేదా అని ప్రశ్న వేస్తే దానిని రద్దు చేశారు. కొనుగోలు కేంద్రాలు సకాలంలో ఏర్పాటు చేయకపోవడం వల్ల తక్కువ ధరకు రైతులు పంటలు అమ్ముకొని నష్టపోయారు. మా హయంలో 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం. ప్రస్తుత ప్రభుత్వం కేవలం 52 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం మాత్రమే కొనుగోలు చేసింది. మేము 54 లక్షల మెట్రిక్ టన్నుల సన్న వరి ధాన్యం కూడా కొనుగోలు చేస్తాం అన్నారు. కొన్నది 24 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే. ధాన్యం కొనుగోళ్లలో ఈ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది అని హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. యాసంగి రైతు భరోసా ఇంతవరకు ఇవ్వలేదు. వరంగల్ జిల్లాలో దేవాదుల కింద పంటలు ఎండిపోతున్నాయి. మల్లన్న సాగర్, దుబ్బాకలో పంటలు ఎండిపోతున్నాయి. వీటి పైన మేము ప్రశ్నలు వేస్తే ఈరోజు ప్రశ్నోత్తరాలు రద్దు చేశారు. రైతు రుణమాఫీ కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. రుణమాఫీ పూర్తయిందని ముఖ్యమంత్రి, మంత్రులు పదే పదే చెబుతున్నారు, కానీ ఇంకా 50 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదు. నిజామాబాద్ జిల్లాలో రుణమాఫీ పరిస్థితి మరింత దారుణంగా ఉంది. నా నియోజకవర్గంలో రైతు భరోసా క్రింద రైతులకు 39 కోట్లు మాత్రమే వేశారు. ఇంకా 37 కోట్లు రావాల్సింది. కాంగ్రెస్ ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేక హడావిడిగా ప్రశ్నోత్తరాలను ఎత్తివేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానాలు ఇవ్వడానికి భయపడుతుంది. సభ్యులకు తెలియకుండా ప్రశ్నోత్తరాల్లో ప్రశ్నలు మారుతున్నాయని హరీశ్‌రావు తెలిపారు. నిన్న రెండు ముఖ్యమైన ప్రశ్నలు ఉండేవి. హెచ్ఎండీఏ భూములు తాకట్టు పెట్టి అప్పు తెచ్చిన విషయం. జీహెచ్ఎంసీ, హెచ్ఎండబ్ల్యూఎస్ నుంచీ అప్పులు తెచ్చిన విషయం. ఇవి ప్రభుత్వానికి ఇబ్బందికరంగా మారుతాయని ఈరోజు ప్రశ్నోత్తరాలను రద్దు చేశారు. ఎంఐఎం వారి ప్రశ్న కూడా ఒకటి ఉండేది. మా మూడవ ప్రశ్న "యాసంగి పంటలు ఎండిపోతున్నాయి" అనే అంశంపై మా కేటీఆర్ ప్రశ్న ఉండేది. శాసన సభ వ్యవహారల

మంత్రిని

అడుగుతున్నా, ప్రశ్నోత్తరాలను ఎందుకు రద్దు చేశారు? ప్రభుత్వం మా ప్రశ్నలకు సమాధానం చెప్పలేక హడావిడిగా ప్రశ్నోత్తరాలను రద్దు చేసింది. స్పీకర్‌తో నిన్ననే ఫోన్‌లో మాట్లాడాను.

హడావుడిగా చేసి క్వశ్చన్ అవర్ లేకుండా చేశారు. ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ఇలా రద్దు చేయడం ఏంటి? క్వశ్చన్ అవర్ మ్యాండేటరీ. జీరో అవర్ పెట్టకపోయినా, కనీసం క్వశ్చన్ అవర్ పెట్టాల్సిందే అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## తెలంగాణ రైల్వేల అభివృద్ధికి కేంద్రం చేయూత

**న్యూఢిల్లీ:** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి, తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు- చేస్తామని ఆ పార్టీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి వివక్ష చూపడం లేదన్నారు. దేశంలో రైల్వే పనితీరుపై రాజ్యసభలో జరిగిన చర్చలో బీజేపీ ఎంపీ లక్ష్మణ్ పాల్గొని, మాట్లాడారు. తాజాగా కేంద్రం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్‌లో తెలంగాణలో రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధికి రూ.5,337 కోట్లు కేటాయించిందని వెల్లడించారు. 2009 నుంచి 2014 వరకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి ఏపీకి కేవలం రూ.886 కోట్లు- కేటాయించిందని చెప్పారు. ప్రస్తుతం తెలంగాణలో రూ.40 వేల కోట్ల పనులు ఆన్ గోయింగ్‌లో ఉన్నాయని తెలిపారు. 2014 నుంచి తెలంగాణలో 753 కిలోమీటర్ల కొత్త రైల్వే ట్రాక్‌ల నిర్మాణం పూర్తి చేశామని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో ఏడాదికి 17 కిలోమీటర్ల రైల్వే ట్రాక్ నిర్మాణం జరిగితే, ప్రస్తుతం 68 కిలోమీటర్ల నిర్మాణం జరుగుతున్నదని వెల్లడించారు. అన్ని రైల్వే లైన్లలో 100 శాతం విద్యుద్దీకరణ పూర్తి చేశామని చెప్పారు. అమృత్ స్టేషన్స్ స్కీం కింద రాష్ట్రంలోని 40 రైల్వే స్టేషన్లను ఆధునీకరించామని తెలిపారు. బ్రిటీ-ష్ కాలంలో నిర్మించిన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణకు రూ.715 కోట్లు-, హైదరాబాద్ స్టేషన్‌కు రూ.327 కోట్లు- కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. ప్రస్తుతం తెలంగాణలోని ఏడు జిల్లాలను కవర్ చేస్తూ 5 వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయని, ఏపీతో కలుపుకొని తెలుగు రాష్ట్రాలకు 13 వందే భారత్ రైళ్లను కేంద్రం కేటాయించిందన్నారు. ఇందిరా గాంధీని గెలిపించి పార్లమెంట్‌కు పంపిన మెదక్ నియోజకవర్గానికి కూడా మోదీ సర్కార్ మూడు రైల్వే స్టేషన్లు కేటాయించిందని తెలిపారు.

## ప్రధాని మోడీతో ఇళయారాజా భేటీ

**న్యూఢిల్లీ:**ప్రధాని నరేంద్ర మోదీని ప్రముఖ సంగీత దర్శకుడు,రాజ్యసభ సభ్యుడు ఇళయరాజా మర్యాదపూర్వకంగా కలిశారు. సంబంధిత ఫొటోలను మ్యూజిక్ డైరెక్టర్ సోషల్ మీడియా వేదికగా షేర్ చేశారు. మోదీజీతో ఎప్పటికీ మర్చిపోలేని సమావేశమిది. నా 'సింఫొనీ- వాలియంట్' సహ పలు అంశాలపై చర్చించాం. ఆయన ప్రశంసలు, మద్దతుకు కృతజ్ఞుడినని పేర్కొన్నారు. లండన్‌లో ఇటీవల ఇళయరాజా 'వాలియంట్' పేరిట మ్యూజికల్ ఈవెంట్ నిర్వహించిన సంగతి తెలిసిందే. లండన్‌లో వెస్ట్రన్ క్లాసికల్ సింఫొనీ నిర్వహించిన తొలి ఆసియా మ్యూజిక్ కంపోజర్‌గా ఇళయరాజా రికార్డు సృష్టించారు. కొన్ని రోజుల క్రితం చెన్నై తిరిగొచ్చిన ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సంగీతానికి వయసుతో సంబంధంలేదన్నారు. భవిష్యత్తులో.. 13 దేశాల్లో 'వాలియంట్' నిర్వహించనున్నారు.

# కుంభమేళా విజయవంతం సరే..

**న్యూఢిల్లీ:** మహాకుంభమేళ విజయవంతం కావడంపై ప్రధాని మోదీ పార్లమెంటులో స్పందించినా... తొక్కిసలాట ఘటనలో మరణించిన వారికి ఆయన నివాళులర్పించ లేదని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. మంగళవారం లోక్ సభలో వెలుపల ఎంపీ రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ప్రయాగ్ రాజ్ వేదికగా నిర్వహించిన మహాకుంభమేళ విజయవంతం కావడంపై ఉత్తరప్రదేశ్ ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారని చెప్పారు. కానీ ఈ ప్రయాగ్ రాజ్‌లో జరిగిన తొక్కిసలాటలో పలువురు మరణించారని... వారికి ప్రధాని మోదీ నివాళులర్పించలేదని చెప్పారు. కుంభమేళా అంటే.. చరిత్ర, సంస్కృతి, సంప్రదాయమని రాహుల్ గాంధీ అభివర్ణించారు. ఆ క్రమంలో ప్రధాని మోదీ వ్యాఖ్యల తో తాము పూర్తిగా ఏకభవీస్తామన్నారు. కానీ తొక్కిసలాట ఘటనలో మరణించిన వారికి ఘనంగా నివాళులు అర్పించక పోవడం పట్ల ఆయన తన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. అలాగే ఈ కుంభమేళ కారణంగా తమకు ఉపాధి లభిస్తోందని యువత ఆశించిదని చెప్పారు. కానీ వారి ఆశలపై నీళ్లు చల్లారన్నారు. అయితే మనది ప్రజాస్వామ్య దేశమని.. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష నాయకుడికి సభలో మాట్లాడే అవకాశం ఉంటుందన్నారు. కానీ తనకు సభలో మాట్లాడే అవకాశం మాత్రం ఇవ్వడం లేదని పేర్కొన్నారు. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26వ తేదీ వరకు దాదాపు 45 రోజుల పాటు- ప్రయాగ్ రాజ్‌లో మహాకుంభమేళ నిర్వహించారు. ఈ మహాకుంభమేళలో పవిత్ర స్నానమాచరించేందుకు దేశవిదేశాల నుంచి కోట్లాది మంది ప్రయాగ్ రాజ్ చేరుకున్నారు. అలా దాదాపు 60 కోట్ల మందికి పైగా భక్తులు గంగానదిలో పవిత్ర స్నానమాచరించారు.ఈ నేపథ్యంలో పార్లమెంట్ బడ్జెట్ రెండో విడత సమావేశాలు ఇటీవల ప్రారంభమైనాయి. దీంతో మంగళవారం లోక్‌సభలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. మహాకుంభమేళ విజయవంతమైందన్నారు. అందుకు యూపీ ప్రజలతోపాటు ప్రభుత్వాన్ని ఆయన ధన్యవాదాలు తెలిపారు. భారత్ అంటే ఏమిటనేది ఈ మహాకుంభమేళ ద్వారా మరోసారి ప్రపంచానికి నిరూపితమైందన్నారు.జనవరి 29వ తేదీన మౌని అమావాస్య. ఈ నేపథ్యంలో కోట్లాది మంది ప్రజలు పుణ్య స్నానమాచ రించేందుకు ప్రయాగ్ రాజ్ చేరుకున్నారు. ఆ క్రమంలో తొక్కిసలాట జరిగింది. దీంతో పలువురు భక్తులు మరణించగా, మరికొంతమంది తీవ్రంగా గాయపడ్డారు. అలాగే దేశ రాజధాని న్యూఢిల్లీలో సైతం మహాకుంభమేళలో పాల్గొనేందుకు ప్రయాగ్ రాజ్ రైల్వే స్టేషన్‌కు భారీగా భక్తులు చేరుకున్నారు. ఆ సమయంలో సైతం తొక్కిసలాట జరిగింది. ఆయా ఘటనల్లో మృతులకు ప్రధాని మోదీ నివాళులర్పించ లేదని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు.

# వల్లభనేని వంశీకి మరో షాక్

విజయవాడ: గన్నవరం మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత వల్లభనేని వంశీ కి మరోషాక్ తగిలింది.. ఇప్పటికే సత్యవర్ధన్ కిడ్నాప్, బెదిరింపుల కేసులో ఈ నెల 28వ తేదీ వరకు రిమాండ్ ఖైదీగా వల్లభనేని వంశీ ఉన్నారు.. అయితే, ఆత్కూరు పోలీస్ స్టేషన్‌లో నమోదైన కబ్జా కేసులో వల్లభనేని వంశీకి ఏప్రిల్ 1వ తేదీ వరకు గన్నవరం కోర్టు రిమాండ్ విధించింది. కాగా, కబ్జా కేసులో వల్లభనేని వంశీ మోహన్‌పై నమోదైన కేసులో కోర్టు పీటీ- వారెంట్‌కు అనుమతి ఇవ్వడంతో గన్నవరం కోర్టులో వంశీని పోలీసులు హాజరుపరిచారు.. విజయవాడ సబ్‌జైలులో వల్లభనేని వంశీని అదుపులోకి తీసుకుని.. గన్నవరం తరలించిన ఆత్కూరు పోలీసులు.. గన్నవరం కోర్టులో వల్లభనేని వంశీ మోహన్‌ను హాజరుపరిచారు.. అయితే, ఆత్కూరు పీఎస్‌లో నమోదైన భూ కబ్జా కేసులో వల్లభనేని వంశీకి ఏప్రిల్ 1వ తేదీ వరకు రిమాండ్ విధించింది గన్నవరం కోర్టు.. అనంతరం తిరిగి విజయవాడ సబ్ జైలుకు వంశీని తరలించారు పోలీసులు.. ఇప్పటికే సత్య వర్ధన్ కిడ్నాప్ కేసులో ఈ నెల 28వ తేదీ వరకు రిమాండ్‌లో ఉన్న వల్లభనేని వంశీకి.. తాజా రిమాండ్‌తో బిగ్ షాక్ తగిలినట్టు- అయ్యింది.. అంటే.. అంటే.. రిమాండ్‌లో ఉండగానే.. మరో రిమాండ్ ఎదుర్కోవాల్సిన పరిస్థితి వచ్చింది..




## ఐపీఎల్‌కు ముందు జియో యూజర్లకు గుడ్‌న్యూస్..
## ఉచితంగా.. 90 రోజులు

క్రికెట్ అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఇండియన్ ప్రీమియం లీగ్ 2025 మరికొన్ని రోజుల్లో ప్రారంభం కానుంది. ఈ ఐపీఎల్ మ్యాచ్‌లను డిజిటల్ వేదికగా జియో ప్రసారం చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే, ఇప్పటివరకు ఉచితంగా వీక్షించిన అభిమానులకు.. జియోహాట్‌స్టార్ విలీనం రూపంలో షాక్ తగిలింది. మ్యాచ్‌ల కోసం కనీస సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాల్సిన అవసరం ఏర్పడింది. ఈ నేపథ్యంలోనే లీగ్ టోర్నీ ప్రారంభానికి ముందు జియో యూజర్లకు కంపెనీ గుడ్ న్యూస్ చెప్పింది. ఎంపిక చేసిన ప్లాన్లపై జియో యూజర్లు 90 రోజుల పాటు ఉచితంగా జియోహాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్‌ను పొందొచ్చని ప్రకటించింది.

రూ.299, అంతకంటే ఎక్కువ ధర కలిగిన ప్లాన్‌లపై ఈ ఆఫర్ అందిస్తున్నారు. పాత, కొత్త యూజర్లు ఈ ప్లాన్లతో రీఛార్జ్ చేసుకుంటే.. 90 రోజుల పాటు జియోహాట్‌స్టార్ ప్రసారాలను ఉచితంగా వీక్షించొచ్చు. మొబైల్, టీవీల్లో 4కే స్ట్రీమింగ్ సేవలు పొందొచ్చు. దీంతో పాటు 50 రోజుల జియో ఫైబర్ సేవలను కూడా ఉచితంగా అందుకోవచ్చని రిలయన్స్ జియో వెల్లడించింది. ఇందులో అపరిమిత వైఫై, 800ప్లస్ ఓటీటీ ఛానల్స్, 11 ఓటీటీ యాప్స్‌ను వీక్షించొచ్చు.

## ఈపీఎఫ్‌లో ఆటో ప్రాసెస్..
## 3 రోజుల్లోనే సెటిల్‌మెంట్లు




దిల్లీ: ఉద్యోగ భవిష్యనిధి సంస్థ క్లెయిమ్ సెటిల్‌మెంట్లను వేగవంతం చేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అటానమస్ ప్రక్రియ ద్వారా మార్చి 6 వరకు అత్యధికంగా 2.15 కోట్ల క్లెయిమ్‌లను పరిష్కరించింది. గతేడాదితో పోలిస్తే ఈ సంఖ్య రెట్టింపు కంటే అధికమని కేంద్రం పార్లమెంట్‌కు వెల్లడించింది. గతేడాది 89.52 లక్షల క్లెయిమ్‌లను పరిష్కరించినట్లు తెలిపింది.

ఈపీఎఫ్‌లో విత్‌డ్రాకు సంబంధించిన క్లెయిమ్‌ల పరిష్కారం దాదాపు 60 శాతం ఆటోమోడ్‌లోనే జరుగుతున్నాయని కేంద్ర కార్మిక శాఖ సహాయ మంత్రి శోభా కరాంద్లజే లోక్‌సభలో ఓ ప్రశ్నకు సోమవారం లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. విత్‌డ్రాకు సంబంధించి ఆటోమోడ్‌లో చెల్లింపుల పరిమితిని లక్ష రూపాయలకు పెంచామని చెప్పారు. అనారోగ్యం/ ఆస్పత్రి ఖర్చులు, ఇంటి నిర్మాణం, చదువు, వివాహం వంటివి ఆటోమోడ్‌లో చేర్చినట్లు చెప్పారు. ఈ మోడ్‌లో మూడు రోజుల్లోనే క్లెయిమ్‌లు పరిష్కారం అవుతాయని చెప్పారు.

అలాగే, ఈపీఎఫ్ఓ సభ్యులకు సంబంధించిన వివరాల్లో తప్పులు సరిదిద్దుకునే ప్రక్రియను సరళతరం చేసినట్లు మంత్రి వెల్లడించారు. యూఏఎన్‌తో ఆధార్ అనుసంధానం అయిన సభ్యులు ఈపీఎఫ్ఓ జోక్యం లేకుండా సొంతంగానే తప్పులు సరిదిద్దుకోవచ్చని పేర్కొన్నారు. 96 శాతం తప్పులు ఈపీఎఫ్ఓ జోక్యం లేకుండానే జరుగుతున్నాయని, 99 శాతం క్లెయిమ్‌లు ఆన్‌లైన్‌లోనే పరిష్కారమవుతున్నాయని మంత్రి తెలిపారు. 2025 మార్చి 6 వరకు 7.14 కోట్ల క్లెయిమ్‌లు ఆన్‌లైన్ మోడ్ ద్వారా దాఖలైనట్లు తెలిపారు.

## 'డీప్' వర్రీ: చైనా దాటకుండా
## ఉద్యోగులపై డీప్‌సీక్ ఆంక్షలు!

తక్కువ ధరలో, మెరుగైన సామర్థ్యాలతో లాంగ్వేజీ మోడల్‌ను ఆవిష్కరించి ప్రపంచం దృష్టిని ఆకర్షించిన డీప్‌సీక్‌లో కొత్త గుబులు మొదలైంది. ఉద్యోగులు ఎవరైనా కంపెనీ రహస్యాలను బయటపెడతారేమోనని ఆందోళన చెందుతోంది. దీంతో వారిని విదేశాలకు వెళ్లకుండా అడ్డుకుంటోంది. అంతేకాదు వాళ్ల పాస్‌పోర్టులు కూడా స్వాధీనం చేసుకుందని 'ది ఇన్ఫర్మేషన్' పేర్కొంది.

డీప్‌సీక్ రేసులోకి వచ్చాక అమెరికా, చైనా మధ్య ఈ రంగంలో పోటీ నెలకొంది. అప్పటి వరకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో అమెరికాదే పైచేయిగా ఉంది. కానీ, డీప్‌సీక్ రంగ ప్రవేశంతో సీన్ మారిపోయింది. దీంతో చైనా ప్రభుత్వం కూడా డీప్‌సీక్‌ను 'జాతీయ సంపద'గా భావిస్తోంది. డీప్‌సీక్‌లో ఎవరు పెట్టుబడులు పెట్టాలో కూడా ప్రభుత్వమే నిర్ణయిస్తోంది. కంపెనీని ఓ బంగారు బాతులా చూసుకుంటోంది.



## వేగం 260 కి.మీ.
## ధర రూ.4.2 కోట్లు

మెర్సిడెజ్ బెంజ్ తన మేబాక్ శ్రేణిని భారత్‌లో విస్తరించింది. తద్వారా అల్ట్రా లగ్జరీ విభాగంలో తన వృద్ధి కొనసాగించాలని భావిస్తోంది. రూ.4.2 కోట్ల(ఎక్స్ షోరూం) ధరతో ఎస్ఎల్ 680 మోనోగ్రామ్ సిరీస్ కారును ఆవిష్కరించింది. వచ్చే ఏడాది వీటి డెలివరీ ప్రారంభం కావొచ్చు. 585 హార్స్‌పవర్‌ను అందించగల 4.0 లీటర్ వీ8 బైటర్బో ఇంజిన్ దీని సొంతం. గరిష్ఠ వేగం గంటకు 260 కి.మీ.గా కంపెనీ చెబుతోంది.

# 'ప్రతీకార' సుంకాల ప్రభావం మనపై తక్కువే



## ఎగుమతులు 3-3.5 శాతమే తగ్గొచ్చు
## అమెరికా టారిఫ్‌లపై
## ఎస్‌బీఐ రీసెర్చ్ నివేదిక

దిల్లీ: మనదేశంపై అమెరికా ప్రతీకార టారిఫ్‌ల ప్రభావం చాలా తక్కువగానే ఉండొచ్చని ఎస్‌బీఐ రీసెర్చ్ నివేదిక పేర్కొంది. మన ఎగుమతులకు ప్రత్యామ్నాయ ప్రాంతాలను వెతకడంతో పాటు, ఐరోపా నుంచి అమెరికాకు తూర్పు ఆసియా ప్రాంతం మీదుగా సరఫరా చేసే ప్రణాళికలనూ భారత్ రూపొందిస్తోందని తెలిపింది. అమెరికా ప్రభావం వల్ల, భారత ఎగుమతులు మహా అయితే 3-3.5% తగ్గొచ్చని.. తయారీ, సేవల రంగంలో అధిక ఎగుమతి లక్ష్యాలను నిర్దేశించుకోవడం ద్వారా ఆ ప్రభావమూ లేకుండా చూసుకోవచ్చని వివరించింది.

'అల్యూమినియం, ఉక్కుపై గత వారం అమెరికా విధించిన టారిఫ్‌ల వల్ల భారత్‌పై పెద్ద ప్రభావం పడదు. అమెరికాతో అల్యూమినియంలో 13 మిలియన్ డాలర్ల మేరబీ ఉక్కులో 406 మిలియన్ డాలర్ల మేర అంటే చాలా తక్కువ వాణిజ్య లోటే ఉండడం మనకు కలిసొచ్చే అంశమ'ని నివేదిక తెలిపింది. అమెరికాకు భారత్ ప్రధాన ఉక్కు ఎగుమతిదారు కాదు. అల్యూమినియం విషయంలో టాప్-10 దేశాల్లో ఉన్నా..2018-24 మధ్య భారత్ వాటా 3% నుంచి 2.8 శాతానికి తగ్గింది. భారత్ ఇప్పటికే పలు దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల (ఎఫ్‌టీఏ)పై చర్చలు జరుపుతోంది. ఎగుమతి ఆధారిత దేశీయ తయారీకి మద్దతునివ్వడం వీటి ముఖ్య ఉద్దేశమని గుర్తు చేసింది.

## ఇంధన నిల్వ విభాగంలో సరికొత్త ఉత్పత్తుల ఆవిష్కర్ణకు రంగం సిద్ధం



హైదరాబాద్,మార్చి 17: దేశంలో ఇంధన నిల్వలతో పాటు విద్యుత్ మొబిలిటీ రంగంలో అగ్రగామిగా ఉన్న PURE ఎనర్జీ (ప్యూర్) సోమవారం అంటే.. మార్చి 17వ తేదీన కీలక ప్రకటన చేసింది. ఇంధన నిల్వ విభాగంలో సరికొత్త ఉత్పత్తులను ఆవిష్కరించనున్నట్లు ఆ సంస్థ వెల్లడించింది. వాటిని మార్చి 25వ తేదీన హైదరాబాద్ వేదికగా ఆవిష్కరించనున్నట్లు తెలిపింది. వీటి ఆవిష్కరణలపై డాక్టర్ ప్యూర్ వ్యవస్థాపకుడు ఎండీ నిశాంత్ డోంగరి స్పందించారు. తాము అధునాతన బ్యాటరీ సాంకేతికత, ఏఐ ఆధారిత పవర్ ఎలక్ట్రానిక్స్, పునరుత్పాదక ఇంధన నియంత్రణతో అత్యంత సమర్థవంతమైన విద్యుత్ శక్తి వ్యవస్థను సమన్వయం చేసే వినూత్న శక్తి నిల్వ ఉత్పత్తులను PuREPower ద్వారా పరిచయం చేయడానికి సంతోషిస్తున్నామని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తమ ఉత్పత్తులను ప్రదర్శిస్తామన్నారు.

ఈ సంస్థ సహ వ్యవస్థాపకుడు, సీఈవో రోహిత్ వదేరా మాట్లాడుతూ.. దేశంలో ప్రతిష్టాత్మక పునరుత్పాదక ఇంధన లక్ష్యాల పాత్ర ప్రశంసనీయమన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలను ఆయన సమగ్రంగా వివరించారు. హైదరాబాద్‌లోని HICC నోవాటెల్‌లో జరగనున్న ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి నీతి ఆయోగ్ సభ్యుడు డాక్టర్ వి. కె. సారస్వత్, శ్రీ యూజీన్ హువాంగ్, క్రియేటివ్ సెన్సార్స్ ఇంక్ , టెకో ఇమేజ్ సిస్టమ్స్ ఛైర్మన్ హాజరు కావటంతో పాటుగా విప్లవాత్మక PuREPower ఉత్పత్తులను అధికారికంగా ఆవిష్కరించనున్నారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరైన వారికి PuREPower ఉత్పత్తి డెమోలు, వాటి వాణిజ్య ప్రకటనలు, పంపిణీలకు సంబంధించి.. ప్రత్యేక ప్రివ్యూను అందిస్తుంది. వాణిజ్యం నుంచి గ్రిడ్ స్కేల్ వరకు శక్తి నిల్వ యొక్క ప్రకృతి దృశ్యాన్ని పునర్నిర్మించగల వాటి సామర్థ్యంపై లోతైన అవగాహన అందిస్తుందని ప్యూర్ పవర్ ఓ ప్రకటనలో వివరించింది.

## భారీగా పతనమవుతున్న ఓలా షేర్లు..
## ఏడాది కనిష్టానికి చేరిక



ప్రముఖ ఎలక్ట్రిక్ టూవీలర్ తయారీ సంస్థ ఓలా షేర్లు 52 వారాల కనిష్టానికి చేరుకున్నాయి. గత కొన్ని రోజులుగా ఓలా షేర్ ధరలు పతనమవుతూనే ఉన్నాయి. సోమవారం ఒక్కరోజే ఓలా షేర్లు 7 శాతం మేర పడిపోయాయి. దీంతో ఓలా సంస్థ షేర్ ధర సోమవారం మార్కెట్ ముగిసే సమయానికి 46.93గా ఉంది. గత మూడు నెలల్లో 50 శాతానికి పైగా ఓలా షేర్ పడిపోయింది. సంస్థను వరుస వివాదాలు చుట్టుముడుతుండడమే షేర్ పతనానికి కారణం

గతంలో ఓలా స్కూటర్ల సర్వీస్ విషయంలో వివాదం చెలరేగిన సంగతి తెలిసిందే. తాజాగా ఓలా ఎలక్ట్రిక్ అనుబంధ సంస్థ అయిన ఓలా ఎలక్ట్రిక్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌పై దివాళా పిటిషన్ దాఖలైంది. కంపెనీ రిజిస్ట్రేషన్ సర్వీస్ ప్రొవైడర్ రోస్మెర్టా డిజిటల్ సంస్థ ఓలాపై బెంగళూరులోని జాతీయ కంపెనీ లా ట్రైబ్యునల్ ముందు దివాళా పిటిషన్ వేసింది. తమకు చెల్లింపులు చేయడంలో ఓలా సంస్థ విఫలమైందని సదరు సంస్థ పేర్కొంది. ఈ పిటిషన్ గురించి ఓలా సంస్థ సెబీకి అందించిన రెగ్యులేటరీ ఫైలింగ్ ద్వారా తెలిపింది. ఆ ఆరోపణలను ఖండించింది.

ఓలా సంస్థపై వస్తున్న వరుస వివాదాలు ఇన్వెస్టర్ల నమ్మకాన్ని పోగొడుతున్నాయి. ఇప్పటివరకు లాభాల్లోకి రాలేకపోయిన ఓలా సంస్థ ఇటీవల పలు నష్ట నివారణ చర్యలను ప్రారంభించింది. పలువురు ఉద్యోగులను తొలగించింది. తన మార్కెట్ వాటాను నిలుపుకుంటూ లాభాల్లోకి వచ్చేందుకు ప్రయత్నించింది. ఈ నేపథ్యంలో దాఖలైన దివాళా పిటిషన్ ఓలాను పెద్ద దెబ్బ కొట్టింది.



## లాభాల్లో ముగిసిన సూచీలు..
## 22,500 ఎగువన నిఫ్టీ

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. గతవారం నష్టాల్లో ట్రేడయిన సూచీలు.. ఈ వారాన్ని లాభాలతో ప్రారంభించాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలకు తోడు దేశీయంగా ఫైనాన్షియల్, హెల్త్‌కేర్, ఆటోమొబైల్ షేర్లలో కొనుగోళ్లు సూచీలను ముందుకు నడిపించాయి. దీంతో సెన్సెక్స్ ఇంట్రాడేలో 500 పాయింట్ల మేర లాభపడగా.. నిఫ్టీ మళ్లీ 22,500 ఎగువన ముగిసింది. బీఎస్ఈ సెన్సెక్స్ ఉదయం 73,830.03 (క్రితం ముగింపు 73,828.91) పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా ప్రారంభమైంది. కాసేపటికే లాభాల్లోకి వచ్చింది. ఇంట్రాడేలో 74,376.35 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 341.04 పాయింట్ల లాభంతో 74,169.95 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 111.55 పాయింట్ల లాభపడి 22,508.75 వద్ద స్థిరపడింది. మార్కెట్ ముగిసే సమయానికి డాలరుతో రూపాయి మారకం విలువ 23 పైసలు బలపడి 86.82గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంక్ షేర్లు, బజాజ్ ఫైనాన్స్, అదానీ పోర్ట్స్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఐటీసీ, నెస్లే ఇండియా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రిలయన్స్, ఏషియన్ పెయింట్స్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 71.2[illegible] డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3004 డాలర్ల ఎగువన ట్రేడవుతోంది.

# త్వరలో ఇన్సూరెన్స్‌పై జీఎస్టీ తగ్గనుందా..

ప్రస్తుతం ఆరోగ్య బీమా, జీవిత బీమా ప్రీమియంలపై 18 శాతం జీఎస్టీ వసూలు చేస్తున్నారు. ప్రీమియం, జీఎస్టీ విడివిడిగా డబ్బు చెల్లించాల్సి వస్తుండటంతో పాలసీదారులు అదనపు ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇదే అంశాన్ని లోక్‌సభలో లేవనెత్తారు ఖమ్మం ఎంపీ ఆర్.రఘురాం రెడ్డి. ఆయన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వకంగా సమాధాన మిచ్చారు. ఇన్స్యూరెన్స్ ప్రీమియం రేట్ల సవరణలపై గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ కన్వీనర్ సామ్రాట్ చౌదరి సిఫార్సులు వెల్లడించారు. ఇన్స్యూరెన్స్ ఉత్పత్తులపై ప్రత్యేక నియంత్రణ వ్యవస్థ ఉంది. నిబంధనలకు అనుగుణంగా ప్రీమియంపై జీఎస్టీ విడిగా వసూలు




చేస్తారు. ఈ రేటును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కూడిన రాజ్యాంగబద్ధ సంస్థ జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయిస్తుంది. లైఫ్ ఇన్సూరెన్స్, హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియంపై వసూలు చేస్తున్న జీఎస్టీ రేట్లను సవరించేందుకు న్యూఢిల్లీలో 2024 సెప్టెంబర్ 9న జరిగిన 54వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ ఏర్పాటైంది. దీనికి బిహార్ డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి కన్వీనర్‌గా ఉన్నారు.

2024 డిసెంబర్ 21న జైసల్మేర్ (రాజస్థాన్)లో జరిగిన 55వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో మరో మారు ఈ అంశంపై చర్చ జరిగింది. లైఫ్,హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియంలపై జీఎస్టీ రేట్ల సవరణల సిఫార్సులు రూపొందించేందుకు మరింత సమయం కావాలని %GoM% కన్వీనర్ సామ్రాట్ చౌదరి కోరారు. ఇందుకు జీఎస్టీ కౌన్సిల్ అంగీకరించి మరింత సమయం మంజూరు చేసింది. అంటే %+శీవీ% తన సిఫార్సులు, సూచనలు అందించిన తర్వాతే జీఎస్టీ కౌన్సిల్ ఒక నిర్ణయానికి. అంతవరకూ ఇన్సూరెన్స్ పాలసీదారులకు ఎలాంటి పన్ను ప్రయోజనాలు కలుగుతాయో చెప్పలేమని కేంద్ర సహాయ మంత్రి వెల్లడించారు.

## మారుతీ సుజుకీ ధరల మోత..
## 2 నెలల్లో రెండోసారి

న్యూదిల్లీ: దేశీయ కార్ల తయారీ దిగ్గజం మారుతీ సుజుకీ మరోసారి వాహన ప్రియులకు షాకిచ్చింది. ఏప్రిల్ 1 నుంచి తమ వాహనాల ధరలను పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడించింది. అత్యధికంగా 4 శాతం వరకు ఈ పెంపు ఉంటుందని తెలిపింది. తయారీ ఖర్చులు, నిర్వహణ వ్యయాలు పెరగడం వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఉత్పత్తి వ్యయం పెరిగిన నేపథ్యంలో వాహన ధరల పెంపు నిర్ణయం తప్పలేదని, దీంతో కొంతభాగం వినియోగదారులకు బదిలీ చేయడం మినహా వేరే మార్గం లేదని మారుతీ సుజుకీ తెలిపింది. మోడల్‌ని బట్టి ధరల పెంపు ఉంటుందని పేర్కొంది. దేశీయ విపణిలో మారుతీ ఎంట్రీ లెవల్ ఆల్టో కే-10 నుంచి మల్టీపర్పస్ వెహికల్ ఇన్విక్టో వరకు పలు రకాల మోడళ్లను విక్రయిస్తోంది. వీటి ధరలు దాదాపు రూ.4 లక్షల నుంచి రూ.29 లక్షల వరకు ఉన్నాయి.

వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...



## అదే పౌరుషం.. అదే రోషం.. తగ్గేదేలే

కల్యాణ్ రామ్, విజయశాంతి ప్రధాన పాత్రల్లో నటిస్తోన్న చిత్రం 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'. తాజాగా ఈ సినిమా టీజర్ విడుదలైంది. ఇందులో పాల్గొన్న కల్యాణ్‌రామ్, విజయశాంతి సినిమాకు సంబంధించిన పలు ఆసక్తికర విశేషాలు పంచుకున్నారు. ఈ సినిమాలో తాను యాక్షన్ సీక్వెన్స్ కోసం వర్క్ చేసినట్లు విజయశాంతి చెప్పారు. సింగిల్ షాట్‌లోనే ఫైట్స్ చేశానని ఆమె తెలిపారు. అది చూసి సెట్‌లో ఉన్న వాళ్లందరూ ఆశ్చర్యపోయారన్నారు. అదే పౌరుషం.. అదే రోషం.. తగ్గేదే లే.. ఎంత వయసైనా ఇంతే స్ట్రాంగ్‌గా ఉంటానని ఆమె వెల్లడించారు.




అనంతరం విజయశాంతి మాట్లాడుతూ.. "ఈ స్టోరీ వినగానే ఏదో తెలియని అనుభూతి. తప్పకుండా చేయాలనిపించింది. కల్యాణ్‌రామ్.. అన్ని విషయాలను దగ్గరుండి చూసుకున్నారు. సినిమా పూర్తైపోయింది. ఇకపై మీ అందరినీ మిస్ అవుతుంటా. వీలున్నప్పుడల్లా మనం కలుద్దాం. ఈ సినిమాను ఆదరించాల్సిన బాధ్యత ఇక మీ చేతుల్లోనే ఉంది. ఇందులో నేను యాక్షన్ సీన్స్ కూడా చేశా. నా అభిమానులకు తప్పకుండా నచ్చుతుంది. యాక్షన్ సీన్స్ అని చెప్పగానే కాస్త సవాలుగా అనిపించింది. షూట్ రోజు సెట్‌లో ఉన్న వాళ్లందరూ ఎంతో కంగారుపడ్డారు. కానీ, తొలి షాట్‌లోనే సీన్ పూర్తిచేశా. అందరూ ఆశ్చర్యపోయారు. అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడూ విజయశాంతినే. అదే పౌరుషం.. అదే రోషం.. తగ్గేదే లే. ఎంత వయసు వచ్చినా అంతే స్ట్రాంగ్, క్రమశిక్షణతో ఉంటాను. నా తల్లిదండ్రులు క్రమశిక్షణగా పెంచడం వల్లే మీ అందరి ఆశీస్సులు పొంది ఈ స్థాయికి వచ్చా" అని విజయశాంతి చెప్పారు.

## 'ఆర్‌సీ 16'లో కన్నడ దివంగత నటుడి సతీమణి..!

రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతోంది. 'ఆర్‌సీ 16'గా ఇది ప్రచారంలో ఉంది. ఈ సినిమాలో కన్నడ దివంగత నటుడు చిరంజీవి , నటి మేఘనా రాజ్ భాగమైనట్లు వార్తలు వస్తున్నాయి. ఇందులోని ఓ కీలక పాత్ర కోసం టీమ్ ఆమెను సంప్రదించిందని సమాచారం. పాత్ర నచ్చడంతో ఆమె కూడా వెంటనే ఇందులో నటించేందుకు అంగీకరించారని టాక్. ఈ మేరకు ఆమె చిత్రీకరణలో భాగమయ్యారని సోషల్‌మీడియాలో కథనాలు చక్కర్లు కొడుతున్నాయి. దీనిపై టీమ్ నుంచి లేదా ఆమె నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.








## అద్భుతాల కోసం ఎదురుచూడొద్దు

తరచూ అందమైన ఫొటోలు, వీడియోలు షేర్ చేసే నటి తమన్నా తాజాగా ఒక సందేశాత్మక పోస్ట్‌ను నెటిజన్లతో పంచుకున్నారు. జీవితంలో అద్భుతాలు జరగాలని ఎదురుచూడొద్దని ఆమె కోరారు. దాని బదులు మనమే అద్భుతాన్ని సృష్టించాలని అన్నారు. తమన్నా, నటుడు విజయ్ వర్మ తమ రెండేళ్ల ప్రేమ బంధానికి ముగింపు పలికారంటూ ప్రచారం జరుగుతోన్న వేళ ఆమె పెట్టిన ఈ సందేశం నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తోంది. దీనితోపాటు ఆమె తన స్నేహితులతో కలిసి పార్టీ చేసుకున్న ఫొటోలను సైతం అభిమానులతో పంచుకున్నారు. రాషా థడానీ, మనీశ్ మల్హోత్రలతో కలిసి దిగిన ఈ ఫొటోల్లో ఆమె నవ్వుతూ కనిపించారు. తమన్నా పెట్టిన ఈ పోస్టులు చూసిన నెటిజన్లు ప్రేమ విఫలమైందనే బాధ నుంచి బయటకు వచ్చేందుకు ఆమె ప్రయత్నిస్తున్నారని భావిస్తున్నారు.

## నిధికి తప్పని నిరీక్షణ...

అందాల భామ నిధి అగర్వాల్ నిరీక్షణకు ఇంకాస్తంత టైమ్ పట్టక తప్పడం లేదు. తెలుగులో చేస్తున్న రెండు పాన్ ఇండియా సినిమాలు వాయిదా మీద వాయిదా పడటంతో అమ్మడు కాస్తంత నిరాశకు లోనవుతున్నట్టు తెలుస్తోంది. ఆ మధ్య ఒకే రోజున రెండు పాన్ ఇండియా సినిమాల్లో ఇటు తెలంగాణ, అటు ఆంధ్రా మధ్య చక్కర్లు కొడుతున్నారంటూ నిధి సోషల్ మీడియా వేదికగా తన హర్షాన్ని వెలిబుచ్చింది. తెలుగులో చేస్తున్న ఈ రెండు కూడా క్రేజీ ప్రాజెక్ట్స్ కావడంతో తప్పకుండా తనకు మరోసారి ఈ సినిమాలతో జాతీయ స్థాయిలో క్రేజ్ వస్తుందని నిధి భావించింది. ఇప్పటికే అనేక పర్యాయాలను వాయిదా పడిన పవన్ కళ్యాణ్ 'హరిహర వీరమల్లు' మూవీని మే 9న విడుదల చేయబోతున్నట్టు మేకర్స్ తెలిపారు. ఇక మరో పాన్ ఇండియా మూవీ 'ది రాజా సాబ్' విడుదల ఎప్పుడనేది ప్రశ్నగా మారిపోయింది.

## పవర్‌ఫుల్‌గా అర్జున్ సన్నాఫ్ వైజయంతి




కల్యాణ్‌రామ్ కథానాయకుడిగా ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'. విజయశాంతి, సోహైల్‌ఖాన్, సయీ మంజ్రేకర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మాతలు. తాజాగా ఈ సినిమా టీజర్ విడుదలైంది. కల్యాణ్ రామ్, విజయశాంతి పాత్రలను పరిచయం చేస్తూ దీనిని విడుదల చేశారు. "పది సంవత్సరాల నా కెరీర్‌లో ఇలాంటి ఎన్నో ఆపరేషన్స్. కానీ, చావుకు ఎదురవుతున్న ప్రతిసారీ నా కళ్ల ముందు కనిపించే ముఖం నా కొడుకు అర్జున్" అంటూ విజయశాంతి చెప్పే సంభాషణలతో ఈ టీజర్ మొదలైంది. తల్లీ తనయుల అనుబంధం నేపథ్యంలో ఈసినిమా సిద్ధమవుతున్నట్లు టీజర్ చూస్తే తెలుస్తోంది. "రేపటి నుంచి వైజాగ్‌ని పోలీస్ బూట్లు, నల్ల కోట్లు కాదు. ఈ అర్జున్ విశ్వనాథ్ కనుసైగలు శాసిస్తాయి" అని కల్యాణ్ రామ్ చెప్పే పవర్‌ఫుల్ డైలాగ్‌లు ప్రేక్షకులను అలరించేలా ఉన్నాయి.

## కుటుంబ ప్రేక్షకులకు నచ్చేలా..

సుశాంత్, జాన్య జోషి, విధి ప్రధాన పాత్రల్లో శివ్ హరే తెరకెక్కించిన చిత్రం 'కిస్ కిస్ కిస్సిక్'. నృత్యదర్శకుడు గణేశ్ ఆచార్య భార్య విధి ఆచార్య నిర్మించారు. ఇందులో గణేశ్ కీలక పాత్ర పోషించడంతో పాటు స్వయంగా కొరియోగ్రఫీ చేశారు. ఈ సినిమా మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా ఈ నెల 21న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే ఆదివారం హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ ప్రెస్‌మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొరియోగ్రాఫర్ గణేశ్ ఆచార్య మాట్లాడుతూ.. "ఇది చాలా అందమైన కాన్సెప్ట్ ఉన్న సినిమా. యాక్షన్, రొమాన్స్, పాటలు అన్నీ అలరిస్తాయి. కుటుంబ ప్రేక్షకులకు నచ్చేలా ఉంటుంది. మైత్రీ మూవీస్ ద్వారా ఇది విడుదల కానున్నందుకు ఆనందంగా ఉంది. దీన్ని తప్పకుండా ఆదరించాలని కోరుకుంటున్నా" అన్నారు. "ఇది మంచి ఎంటర్‌టైనర్. దీంట్లో మొత్తం తొమ్మిది పాటలున్నాయి. వాటిలో ఐదు పాటలు ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉన్నాయి. ఈ చిత్రం పెద్ద బ్లాక్‌బస్టర్ కావాలని కోరుకుంటున్నా" అన్నారు నిర్మాత నవీన్ ఎర్నేని. ఈ కార్యక్రమంలో సుశాంత్, జాన్య జోషి, విధి పాల్గొన్నారు.





## సల్మాన్‌ఖాన్ నుంచి ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చు

బాలీవుడ్ అగ్ర కథానాయకుడు సల్మాన్ ఖాన్ హీరోగా రానున్న చిత్రం 'సికందర్'. ఇందులో సల్మాన్ సరసన రష్మిక కనిపించనున్నారు. ఇటీవల హోలీ సందర్భంగా ఈ సినిమా నుంచి 'భం భం భోలే శంభు..' అనే పాటను విడుదల చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఆ పాట బీటీఎస్‌ను చిత్రబృందం పంచుకుంది.

ఆ బీటీఎస్ వీడియో షేర్ చేసిన రష్మిక ఈ హీరో గురించి మాట్లాడారు. 'సల్మాన్ ఖాన్ నుంచి ఎన్నో కొత్త విషయాలు నేర్చుకోవచ్చు. సెట్‌లో ఎంతో ఎనర్జీతో ఉంటారు' అని కామెంట్ చేశారు. ఈ కామెంట్ అభిమానుల్లో ఉత్సాహం పెంచింది. ఇక గతంలోనూ సల్మాన్ గురించి రష్మిక మాట్లాడారు. ఆయనతో నటించడం తన కల అని పేర్కొన్నారు. పెద్ద స్టార్ హీరో అయినా.. ఒదిగి ఉంటారన్నారు. షూటింగ్‌లో తనకు ఆరోగ్యం బాగా లేకపోతే సల్మాన్ ఇంటి నుంచి భోజనం తెప్పించేవారని తెలిపారు.